# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు — తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY



**విలేఖరులు కావలెను...**

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

**నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954**



పబ్లిషర్: హైదరాబాద్ సంపుటి : 1 సంచిక : 25 గురువారం 05- 9-2024 పేజీలు : 4 వెల రూ.- 3


## జవహర్‌నగర్ పరిధిలో రంగనాథ్ పర్యటన

అనుమతి లేకుండా మాజీ మేయర్ మేకల కావ్య ఫామ్‌హౌస్




## సాధారణ స్థితికి వరద ప్రభావిత ప్రాంతాలు

- ముమ్మరంగా సహాయక చర్యలకొనసాగింపు
-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి





# వరద బాధితులకు బిఆర్ఎస్ సాయం

### ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యలే ఒకనెల వేతనం విరాళం

### పార్టీ అధినేత కెసిఆర్ ఆదేశాలతో నిర్ణయం

### సిద్దిపేటలో వెల్లడించిన హరీష్ రావు



సిద్దిపేట,సెప్టెంబర్4 **మన వెలుగు** రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో వరద బీభత్సం అంతాఇంతా కాదు. భారీ వరదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యవసర వస్తువుల కోసం అల్లాడిపోతున్న పరిస్థితి. ఈ క్రమంలో వరద బాధితులకు విరాళాలు ఇచ్చేందుకు అనేక మంది ముందుకు వస్తున్నారు. తాజాగా బీఆర్ఎస్ నేతలు కూడా వరద బాధితుల కోసం భారీ విరాళాన్ని అందజేయనున్నట్లు మాజీ మంత్రి హరీష్‌రావు ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఒక నెల జీతం విరాళంగా ఇవ్వాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారని తెలిపారు. ఖమ్మం వరదల కారణంగా చాలా నష్టపోయారన్నారు. సిద్దిపేట కౌన్సిలర్‌లు కూడా ఒక నెల జీతం ఇవ్వాలని నిర్ణయించారని మాజీ మంత్రి ప్రకటించారు. మానవ సేవయే మాధవ సేవ.. ఆపదలో ఉన్న వారికి సేవ


మిగతా 2లో


# కెసిఆర్ మాదిరిగా ఫామ్‌హౌజ్‌లో కూర్చోలేదు

- వరదల్లో ప్రజలను ఆదుకునేందుకు వెళ్లాం
- బిఆర్ఎస్ విమర్శలపై మంత్రి పొంగులేటి ఎద్దేవా
- మృతి చెందిన తండ్రీ కూతుళ్లకు నివాళి..చెక్ అందచేత



ఖమ్మం,సెప్టెంబర్4 **మన వెలుగు**

కెసిఆర్ మాదిరిగా విదేశీ కుట్ర అంటూ ఫాంహౌస్‌లో కూర్చోలేదని, చినుకు పడిన క్షణం నుంచి ప్రజల్లోనే ఉన్నామని, మా ముందస్తు చర్యల వల్ల వీలైనంత ప్రాణ నష్టం తగ్గించ గలిగామని, గత ప్రభుత్వం పదేళ్లలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకులు విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని, ప్రజల రక్షణెళి తమకు ముఖ్యమన్నారు. వరదలపై ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ నేత మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను బుధవారం మంత్రి పొంగులేటి తప్పుబట్టారు. దీనికి సంబంధించి మంత్రి పొంగులేటి ఓ ప్రకటన విడుదల చేశారు.


మిగతా 2లో


## కాంగ్రెస్‌లోకి రెజ్లర్లు వినేశ్ ఫోగట్, బజరంగ్ పునియా

### రాహుల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

### హర్యానా ఎన్నికల్లో పోటీకి రాహుల్ ఆఫర్

న్యూఢిల్లీ,సెప్టెంబర్4
**మన వెలుగు**

రెజ్లర్లు వినేష్ ఫోగట్, బజరంగ్ పునియా కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాబోయే హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. బుధవారం మధ్యా హ్నం ఢిల్లీలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని కలిశారు. హర్యానా ఎన్నికల సమయంలో వినేష్, పునియా కాంగ్రెస్‌లో చేరడం కీలక పరిణామం అని రాహుల్ గాంధీ అన్నారు .



## సింగపూర్ చేరుకున్న ప్రధాని మోడీ

### రెండ్రోజులపాటు పర్యటించున్న ప్రధాని



న్యూఢిల్లీ,సెప్టెంబర్4 **మన వెలుగు**

భారతదేశం ఎల్లవేళలా సముచిత, ఆదర్శనీయ పెట్టుబడుల విడిది అవుతుందని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. మిత్రదేశం సింగపూర్‌లో రెండు రోజుల పర్యటనకు ప్రధాని మోడీ బుధవారం ఇక్కడికి వచ్చారు. ఇండియా సింగపూర్ వ్యూహాత్మక భాగస్వామ్యం, స్నేహం మరింత ఇనుమడింప చేసుకునేందుకు మోడీ ఈ పర్యటన తలపెట్టారు. భౌగోళికంగా అత్యంత కీలకమైన

## తెలంగాణలో ఐదురోజులు అతిభారీ వర్షాలు..

### హెచ్చరించిన ఐఎండీ.. ఆరెంజ్ అలెర్ట్ జారీ




వివరాలు 2లో

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
గురువారం 5 సెప్టెంబర్2024

# కెసిఆర్ మాదిరిగా ఫామ్‌హౌజ్‌లో కూర్చోలేదు

(మొదటి పేజి (తరువాయి)



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వచ్చినభారీ వర్షాలు, వరదలు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి వారి వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడానికి క్లౌడ్-బరస్ట్, విదేశీ కుట్ర అంటూ మతిలేని ప్రకటనలు చేసిన బిఆర్ఎస్ నాయకులకు ఇప్పుడు తమ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక అర్హత ఎక్కడిదని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఆ ప్రకటనలో ప్రశ్నించారు. విదేశీ కుట్ర అని ఫాంహౌస్ దాటని బిఆర్ఎస్ పార్టీ పెద్దలు ఈరోజు వరదల గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఆనాడు ప్రకృతిపరంగా కురిసిన వర్షాలను కూడా కుట్రకోణంలో చూసిన ఆ పెద్దమనిషి, ఆయన అల్లుడు హరీష్ రావు కూడా ఇప్పుడు వచ్చిన వర్షాలను కుట్ర కోణంలోనే చూస్తున్నారా అని మంత్రి వ్యాఖ్యానించారు.ఇదిలావుంటే నేలకొండపల్లి ప్రాంతంలో మంత్రి పర్యటించి పునరావాస చర్యలను పరిశీలించారు. అలాగే వరదల్లో కొట్టుకు పోయిన తండ్రీకూతుళ్ల ఇంటికి వెళ్లి నివాళి అర్పించారు. ఆ కుటుంబానికి 5 లక్షల చెక్కును అందచేశారు.

# కాంగ్రెస్‌లోకి రెజ్లర్లు వినేశ్ ఫోగట్, బజరంగ్ పునియా

(మొదటి పేజి (తరువాయి)

అక్టోబర్‌లో హర్యానా అసెంబ్లీ ఎన్నికల జరుగనున్న క్రమంలో కాంగ్రెస్ బుధవారం కాంగ్రెస్ ఎన్నికల సంఘం సమావేశమయ్యింది. ఈ సమావేవంలో వినేష్ ఫోగట్‌ను కాంగ్రెస్ తరపున హర్యానాలోని మూడుఘఅసెంబ్లీ స్థానాల్లో దేనికైనా పోటీ చేయడానికి కాంగ్రెస్ ఆఫర్ చేరసింది. చర్కీదాద్రి, బద్దా, జులనా నియోజ కవర్గాల నుంచి దేనికైనా పోటీ చేసేందుకు వినేష్ ఫోగట్ కు ఆఫర్ ఇచ్చారు. చర్కీ దాద్రీ వినేష్ ఫోగట్ సొంత జిల్లా.., ఆమె సొంత గ్రామం బలాలీ.. బద్దాడా అసెంబ్లీ నియోజకవర్గంలో ఉంది. ఇక ఆమె అత్తమామల ఇల్లు జులనాలో ఉంది.. దీంతో కాంగ్రెస్ ఈ మూడు నియోజకవర్గాలనుంచి వినేష్ ఫోగట్ కు పోటీ చేయాలని కోరారు. మరోవైపు బజరంగ్ పునియా కూడా కాంగ్రెస్ ఆఫర్ ఇచ్చింది. బహదూర్ ఘర్ లేదా భివానీ నుంచి రాబోయే హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని కాంగ్రెస్ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది.ఈ రెండు స్థానాలు జాట్ ల ప్రాబల్యం ప్రాంతాలు. అయితే బద్లీ , ఝజ్జర్ లోని సోనిపట్ నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తానని బజరంగ్ పునియా చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఈ రెండు స్థానాల్లో కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలు బలంగా ఉన్నారు. బద్లీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే కులదీప్ వత్స్.. హర్యానా కాంగ్రెస్ ప్రముఖులలో ఒకరు.. దీంతో ఆయన టికెట్ రద్దు చేయడం కాంగ్రెస్ కు ఇష్టం లేదు. సోనిపల్ లోని ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే సురేంద్ర పర్వాన్ ఓ కేసులో జైలులో ఉన్నారు. ఆ స్థానం నుంచి అతని కుటుంబ సభ్యులలో ఒకరికి టికెట్ ఇవ్వాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ఇప్పటివరకు బజరంగ్ పునియా ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదని తెలుస్తోంది.

# వరద బాధితులకు బిఆర్ఎస్ సాయం

(మొదటి పేజి (తరువాయి)



చేస్తే భగవంతుడికి సేవ చేసినట్టే అని చెప్పుకొచ్చారు. ఖమ్మంలో వరదలు వస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారన్నారు. అన్ని రకాల వస్తువులు పూర్తిగా ధ్వంసం అయ్యాయన్నారు. సిద్దిపేట నుంచి సేవలు అందించేందుకు చాలా మంది ముందుకు వచ్చారని తెలిపారు. సిద్దిపేట నుంచి రేపు 6 లారీల్లో సామాన్లు పంపిస్తున్నామని తెలిపారు. సహాయం చేయడంలో ఇంకా ముందుకు రావాలని హరీష్ రావు పిలుపునిచ్చారు. బుధవారం సిద్దిపేట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో అమర్ నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన మట్టి వినాయకుల పంపిణి కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అమర్ నాథ్ సేవా సమితి సేవలు దేశ వ్యాప్తంగా వెళ్లాయని... వారిని మనస్పూర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు. 13 సంవత్స రాలుగా మంచు కొండల్లో సేవలు అందిస్తున్నారన్నారు. ఆధ్యాత్మిక సేవా కార్యక్ర మాలకు నిలయం సిద్దిపేట అని అన్నారు.

ఇప్పుడు ప్రకృతి కోసం మట్టి వినాయకులు పంచుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపాడాలని అన్నారు. సకల కార్యాలకు విగ్నేశ్వరున్ని మొదటగా పూజిస్తామని.. ఆకర్షణ కన్నా ఆధ్యాత్మిక ముఖ్యమన్నారు. మట్టి గణపతే మహా గణపతి అని తెలిపారు. ప్రకృతి ప్రేమిద్దాం.. మట్టి వినాయకులను పూజిద్దాం అని హరీష్ రావు వెల్లడించారు.

# కేంద్రం జాతీయ విపత్తుగా ప్రకటించాలి : మంత్రి జూపల్లి



నాగర్‌కర్నూల్ : వరద బాధితు కు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ఎవరూ కూడా అధైర్యపడొద్దని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుఅన్నారు.మూడు రోజుల క్రితం కురిసిన అతి భారీ వర్షాలత నా గ ర్ క ర్ నూ ల్ జిల్లాఅతలాకుతలమై, ఆస్తి, పంట నష్టం జరిగిన నేపథ్యంలో మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ పరధిలోని చౌటబెట్ల, నర్సింగరావుపల్లి, తాళ్ల నర్సింగాపూర్ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు.

# వయనాడ్‌కు రాహుల్ నెల జీతం విరాళం

## కేరళ కాంగ్రెస్‌కు అందనున్న సాయం



న్యూఢిల్లీన్యూఢిల్లీ,సెప్టెంబర్4: లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తన పెద్ద మనసు చాటుకున్నారు. కేరళలో ఇటీవల విలయం సృష్టించిన వయనాడ్ కొండచరియల బాధితులకు ఒక నెల జీతాన్ని విరాళంగా ప్రకటించారు. వయనాడ్‌లో పునరావాసం కోసం కార్యక్రమాలు చేపడుతున్న కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి (కేపీసీసీ) ఈ సాయాన్ని ఆయన అందజేయనున్నారు. వయనాడ్ కొండచరియల బాధితుల కోసం చేస్తున్న ప్రయత్నాలకు తనవంతు మద్దతుగా ఈ సాయం చేస్తున్నట్టు ఈ సందర్భంగా రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఒక నెల జీతం రూ. 2.3 లక్షల మొత్తాన్ని అందిస్తున్నట్టు వెల్లడించారు. కాగా జులై 30న వయనాడ్‌లో పెను ప్రకృతి విపత్తు జరిగిన విషయం తెలిసిందే. ఊళ్లకు ఊళ్లే కొట్టుకుపోయాడు. వందలాది మంది చనిపోయారు. వందలాది ఇళ్లు నేలమట్టం అయ్యాయి. ఈ బాధితుల్లో 100 మంది ఇళ్లు కట్టుకోవడానికి కాంగ్రెస్ పార్టీ సాయం చేస్తుందని రాహుల్ గాంధీ ఇటీవలే వాగ్దానం చేశారు. ఈ హామీలో భాగంగానే కాంగ్రెస్ పార్టీ విరాళాలు సమీకరిస్తోందని, రాహుల్ గాంధీ ఇచ్చిన సాయం కూడా ఈ సహాయ నిధులోకి చేరుతుం దని కేపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎం లిజూ తెలిపారు. కాగా నిధుల సేకంణలో భాగంగా 'స్టాండ్ విత్ వయనాడ్-ఐఎన్‌సీ' అనే మొబైల్ యాప్‌ను రూపొం దించామని లిజూ ఒక ప్రకటనలో తెలిపారు. ఇక వయనాడ్‌లో పునరావాస పనులకు సంబంధించిన పురోగతిని కాంగ్రెస్ ఎంపీ కే సుధాకరన్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. విరాళాలను అందజేసే కాంగ్రెస్ పార్టీ విభాగాలు, అనుబంధ సంస్థలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు గుర్తిస్తామని ఆయన చెప్పారు. మొబైల్ యాప్ ద్వారా కాంగ్రెస్ కార్యకర్తలు, మద్దతుదారులు, నాయకులు నేరుగా విరాళాలను ట్రాన్స్‌ఫర్ చేయవచ్చునని పేర్కొన్నారు. విరాళం అందిన వెంటనే ఎస్ఎంఎస్ ద్వారా దాతకు మెసేజ్ వెళ్తుందని, కేపీసీసీ అధ్యక్షుడు కే సుధాకరన్, అసెంబ్లీలో ప్రతిపక్ష నేత వీడీ సతీశన్ సంతకాలతో డిజిటల్ రసీదు వస్తుందని క్లారిటీగా చెప్పారు. ఇటీవల కేరళలోని వాయనాడ్ జిల్లా భారీ వర్షాలకు అతలాకుతలం అయ్యింది. మెరుపు వరదలు కొండచరియలు విరిగిపడడానికి కారణమయ్యాయి. ఈ పెను విపత్తులో కొన్ని ఊళ్లు కొట్టుకుపోయాయి. 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. చాలా మంది ఇళ్లను కోల్పోయారు.

జీవనోపాధికి దూరమయ్యారు. రోడ్లు, కమ్యూనికేషన్ వ్యవస్థ అన్నీ దెబ్బతిన్నాయి.

# తెలంగాణలో ఐదురోజులు అతిభారీ వర్షాలు..

## హెచ్చరించిన ఐఎండీ.. ఆరెంజ్ అలెర్ట్ జారీ

తెలంగాణలో వర్షాలు దంచికొడుతున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా వరదలు పోటెత్తాయి. చెరువులు జలకళను సంతరిం చుకోగా. .వాగులు వంకలు పొంగిపొ ర్లుతున్నాయి. భారీ వర్షాలకు సంభవించిన వరదలతో ఖమ్మం సహా పలుచోట్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తాజాగా వర్షాలపై వాతావరణశాఖ మరో కీలక అప్‌డేట్‌ను అందించింది. రాబోయే ఐదురోజుల పాటు పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. యానం, ఉత్తరాంధ్ర పరిసరాల్లో కొనసాగుతున్న అల్పపీడనం సముద్రమట్టానికి సగటున 3.1 నుంచి 7.6 కిలోమీటర్ల ఎత్తులో ఉందని.. ఎత్తుకువెళ్లే కొలది నైరుతి దిశలో వంగి ఉందని పేర్కొంది. గురువారం వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఈ క్రమంలో రాగల ఐదురోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని.. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఆరెంజ్, మరికొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.బుధవారం కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్,త్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. గురువారం భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అతిభారీ వర్షాలు.. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలుతో కూడిన వర్షాలు పడుతాయని చెప్పింది. గడిచిన 24గంటల్లో నిజామాబాద్, మంచిర్యాల, సిద్దిపేట, కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా సిద్దిపేట జిల్లాలో కొహెడలో 22.3, సముద్రాల గ్రామంలో 21 సెంటీమీటర్ల భారీ వర్షాపాతం రికార్డయ్యిందని టీజీడీపీఎస్ వివరించింది.

# సింగపూర్ చేరుకున్న ప్రధాని మోడీ

(మొదటి పేజి (తరువాయి)



ఈ ఆగ్నేయాసియా దేశం నుంచి భారత్‌కు భారీ పెట్టుబడులను రాబట్టుకునేందుకు ప్రధాని యత్నిస్తారు. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ ఆహ్వానం మేరకు సింగపూర్‌లో పర్యటించే ప్రధాని మోడీ పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. సింగపూర్‌లోని మూడు తరాల నాయకత్వ శ్రేణులతో ముచ్చటిస్తారని భారత అధికార వర్గాలు తెలిపాయి. సింగపూర్‌కు తన ఆగమనాన్ని ప్రధాని మోడీ సామాజిక మాధ్యమాల్లో ఫోటోతో పాటు పొందుపర్చారు. సింగపూర్‌కు మోడీ వెళ్లడం ఇది ఐదోసారి. భారతదేశంలో సంస్కరణలు, ప్రత్యేకించి యువశక్తి ప్రతిభాపాటవాలు , అపార మానవ వనరులు వంటివి భారత్‌ను సర్వదా పెట్టుబడుల కేంద్రం చేస్తున్నాయని మోడీ తెలియచేసుకున్నారు. ఇరు దేశాల మధ్య విస్తృత సాంస్కృతిక సంబంధాలను ఆశిస్తున్నట్లు వివరించారు. బ్రూనేలో తమ అధికారిక పర్యటనను ముగించుకుని, అక్కడి నుంచి మోడీ సింగపూర్‌లో వాలారు. లయన్ సిటీ సింగపూర్‌కు చేరిన ప్రధానికి అక్కడి హోం , న్యాయ వ్యవహారాల మంత్రి కె షణ్ముగం సాదర స్వాగతం పలికారు. ఇక్కడ ప్రధాని మోడీ ఉత్తేజభరిత కార్యాచరణ స్థాయి చర్చల అజెండా ఖరారు అయిందని ప్రధాన మంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఇక ప్రధాని మోడీకి గురువారం పార్లమెంట్ ఆవరణలో అధికారిక స్వాగతం పలుకుతారు. తరువాత ఆయన దేశాధ్యక్షులు థర్మన్ శణ్ముగరత్నంను కలుసుకుంటారు. వీరి మధ్య చర్చలు జరుగుతాయి. గతంలో ప్రధాని మోడీ 2018లో సింగపూర్‌కు వెళ్లారు. ఇప్పుడు ప్రధాని వెంట విదేశాంగ మంత్రి జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. సింగపూర్‌కు చెందిన సీనియర్ రాజకీయ నాయకులు లూంగ్, గో ఛోక్ టాంగ్‌ను కూడా ప్రధాని కలుస్తారు. మోడీ పర్యటన దశలో సెమీకండక్టరు రంగంలో మానవ వనరుల నైపుణ్యాభివృద్ధికి సంబంధించి ఎంఒయులపై సంతకాలు జరుగుతాయని విదేశాంగ శాఖ తెలిపింది. సింగపూర్‌కు చెందిన సంస్థల ద్వారా భారతీయ యువతకు సరైన నైపుణ్యం కల్పించడం, వారికి రిక్రూట్‌మెంట్లు ఉండటం వల్ల ఇకపై భారతీయ యువతరానికి సింగపూర్ ప్రధాన అవకాశాల వేదిక అవుతుందని ఆశాభావం వ్యక్తం అయింది.



# సాధారణ స్థితికి వరద ప్రభావిత ప్రాంతాలు

ఖమ్మం,సెప్టెంబర్4( ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మున్నేరు విలయం నుంచి బాధితులు తేరుకుంటున్నారని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రహదారులపై బురదను శుభ్రం చేసే కార్యక్రమం చురుగ్గా సాగుతుందన్నారు. బుధవారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఇప్పటికే విద్యుత్ పునరుద్దరణ జరిగిందని చెప్పారు. కేవలం మూడు రోజుల్లోనే వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులు సాధారణ స్థితికి తీసుకు వచ్చినట్లు ఆయన వివరించారు. వరద బాధితులకు ఆహారం, నిత్యవసర సరుకులను చేతన ఫౌండేషన్‌తోపాటు పలు స్వచ్ఛంద సంస్థలు పంపిణి చేశాయని పేర్కొన్నారు. పొరుగునున్న వరంగల్, నల్గొండ జిల్లాల నుంచి పారిశుద్ధ్య సిబ్బందిని రప్పించామన్నారు.

ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా మున్నేరు గండం గడిచిందన్నారు. ఇక గురువారం నుంచి వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇంటింటి సర్వే నిర్వహిస్తామన్నారు. ద్వారా నష్టం వివరాలను సేకరిస్తామని తెలిపారు. అలాగే వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ కొనసాగుతుందని చెప్పారు. వరద నీటి ముంపు ప్రాంతాల్లో వంట చేసుకునే అవకాశం లేని వారికి టిఫిన్‌తోపాటు భోజనాలు సైతం అందిస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివరించారు.

మరోవైపు అంటు రోగాలు ప్రబలకుండా శానిటేషన్‌తోపాటు హెల్త్ క్యాంపులు సైతం నిర్వహిస్తున్నామని తెలిపారు. వరద బాధితులకు రగ్గులు, దుప్పట్లతోపాటు ఆయిల్ ప్యాకెట్లు సైతం పంపిణి చేస్తున్నామన్నారు. భద్రాచలం వద్ద గోదావరి వరదలపై ఇప్పటికే అధికారులను అప్రమత్తం చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
గురువారం 5
సెప్టెంబర్2024

# వేములవాడలో అన్నదాన సత్రం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- స్థలాన్ని పరిశీలించిన విప్, కలెక్టర్



వేములవాడ ( మన వెలుగు ) సెప్టెంబర్ 04 :
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం సన్నిధిలో అన్నదానం సత్రం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలోని శివార్చన మండపంవద్ద సత్రం నిర్మాణానికి స్థలాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఆలయ ఈఓ వినోద్ రెడ్డితో కలిసి బుధవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడాతు.. బీసీ అండ్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తాను ఇటీవల స్వామి వారి దర్శనం సందర్భంగా చేసిన ప్రకటనలో భాగంగా ఈ రోజు స్థల పరిశీలన చేశామని తెలిపారు. రాజన్న భక్తులకు సులభంగా వేగంగా దర్శనం, వసతి ఇతర సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. బ్రేక్ దర్శనం అమలు చేస్తునామని తెలిపారు. అలాగే భక్తులకు నిత్యం అన్న దానం అందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రోజు 15 వేల మంది భోజనం చేసేలా భవనాన్ని నిర్మించెలా ప్రతిపాదనలు రూపొందించాలని, ఈ శనివారం లోగా అందజేయాలని అధికారులను ఆదేశించారు.


# మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి 4 రోజుల జైలు శిక్ష



జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 04 :మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి 4 రోజుల జైలు శిక్ష పడిందని ఎస్ఐ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే రంగాపూర్ కి చెందిన వేము లవాడ మహేశ్ 28%ఎతీం% మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనం నడపడంతో ట్రాఫిక్ ఎస్.ఐ రామ చంద్రం కేసు నమోదుచేసి సంబంధిత కోర్టు లో హాజరుపరచగా న్యాయ మూర్తి గారు నాలుగు రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది.ఇలా మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనాలు నడపటం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు మీ అజాగ్రత్త చర్య వలన మీరే కాకుండా అవతలివారి ప్రాణాలు పోవటానికి కూడా భాద్యులు అవుతున్నారు కావున మద్యం సేవించి వాహనాలు నడపకండి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్ఐ సూచించారు.

# వేమెన్ యూనియన్ అధ్యక్షునిగా మోహన్ రెడ్డి






ఆదిలాబాద్ ( మన వెలుగు ) ,సెప్టెంబర్ 04 : అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక మార్కెట్ కమిటీ సంఘ భవనంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గౌరవాధ్యక్షులు నాయిని సుదర్శన ఆధ్వర్యంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా దడువాయి వేమెన్ ఎన్నికల సమావేశం జరిగింది. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కార్యవర్గ ఎన్నికల గురించి ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశం రాష్ట్ర సంఘం వారి ఆదేశానుసారం వారికి ప్రతి జిల్లా కమిటీ నుండి సభ్యుల వివరాలు పంపడం కొరకై ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో గల దడువా యిలు పాల్గొన్నారు. నూతన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఎన్నిక జరిగింది. గౌరవాధ్యక్షులుగా నాయిని సుదర్శన్ ఆదిలాబాద్. ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా: ఏనుగు మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా: ఎల్లాల్ వెంకట్ రెడ్డి ఆదిలాబాద్. కోశాధికారిగా: డి అనిల్ బైంసా, ఉపాధ్యక్షులుగా : పి సతీష్ మంచిర్యాల, రవి కొమురం భీమాసిఫాబాద్, సత్యనారాయ ణ గౌడ్, జైనథ్, సహాయ కార్యదర్శి గా కే ప్రవీణ్ కుమార్ బోథ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ఎస్ ప్రశాంత్ అదిలాబాద్, గౌరవ సలహాదారులు గా ఎం భూమన్న కుబీర్, లస్మన్న సారం గఫూర్, కార్యవర్గ సభ్యులుగా ఇజీజ్ హైమద్ ఇంద్రవెల్లి, వెంకటేష్ నిర్మల్, తులసిరాం బైంసా, కార్తీక్ ఆదిలాబాద్, జాదవ్ భీమ్రావు బోథ్, యం అనిల్ గుడిహత్నూర్, ఎండి అలీ ఖాన్ అదిలాబాద్ లు ఎన్నిక కావడం జరిగింది.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించాలి

- మతపరమైన సమస్యలకు తావులేకుండా ఒకరినొకరు గౌరవించుకోవాలి
- గణేష్ మండపాల వద్ద శానిటేషన్ తప్పనిసరిగా చేయించాలి
- అధికారులు, సిబ్బంది అందరూ పరస్పరం సహకారంతో విజయవంతంగా నిర్వహించాలి
- కలెక్టర్ సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్





జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 04 : గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. బుధవారం గణేష్ ఉత్సవాల సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్త లు, తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులతో కలెక్ట రేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ.. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజలంతా ఐక్యమత్యంతో చేసుకోవాలని కోరారు. ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో చేసుకోవాలని పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ నిబంధన మేరకు రెండు సౌండ్ బాక్స్ లు పెట్టుకోవాలని, నిర్వహకులు ఏ రోజున నిమజ్జనం చేస్తున్నారో పోలీస్ శాఖ వారికి తెలియజేయాలని సూచించారు. ఉత్సవాలు ప్రారంభం నుంచి నిమజ్జనం అయ్యేదాకా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. గణేష్ మండపాల వద్ద ప్రతిరోజూ శానిటేషన్ నిర్వహించాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 7వ తేదీన మొదలు కానున్న వినాయక నవరాత్రి ఉత్సవాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్, మత్స్య, పోలీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టే ఏర్పాట్లపై చర్చించారు. జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి, ధర్మపురి, రాయికల్ మున్సిపల్ ఆద్వర్యంలో వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా కావాల్సిన క్రేన్స్, జేసీబీలు, విద్యుత్ దీపాలు, నీటి సదుపాయం కల్పించాలని ఆయా కమిషనర్లు ఆదేశించారు. మండపాల వారీగా మున్సిపల్ సిబ్బందిని నియమించి పారిశుధ్య పనులు చేయించాలని సూచించారు. విద్యుత్ అధికారులు వినాయక మండపాలు, నిమజ్జనం రోజున విగ్రహాలు వెళ్లే దారిలో విద్యుత్ తీగలు ఎత్తు పెంచి ఇబ్బంది కలగకుండా చూడాలని, సమస్యల పరిష్కారానికి ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో 150 మంది గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతామని, లైఫ్ జాకెట్లు సమకూర్చాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అంబులెన్స్ లు, మెడికల్ క్యాంపు, ఫస్ట్ ఎయిడ్ మందులు అందుబాటులో ఉంటాయని వైద్యాధికారులకు తెలిపారు. ఎక్సైజ్, అగ్ని మాపక శాఖలు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని సూచించారు. నిర్ణీత సమయానికి నిమజ్జనం చేసే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా తమ మండపం, విగ్రహం ఎత్తు, ఏ రోజున నిమజ్జనం చేస్తారో వివరాలు ఇవ్వాలని సూచించారు. ఆయా తేదీల్లో విగ్రహాలను నిర్ణీత సమయానికి తరలించి, నిమజ్జనం చేసేలా అందరూ సహకరించాలని కోరారు. ప్రతి మండపం వద్ద ప్లాస్టిక్ డ్రమ్మల్లో నీరు, ఇసుక నిలువ ఉంచాలని సూచించారు. ఈ నెల 15 నుండి 17 వరకు రెండు రోజులు నిమజ్జనం ఉన్నందున ఎటువంటి అవాంతరాలకు తావులేకుండా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తామని తెలిపారు. డిజే సౌండ్స్ నిమజ్జనం ర్యాలీలో అనుమతి లేదని, డిజే సౌండ్స్ ఉండటం వల్ల కమ్యూనికేషన్ ఉండదని వివరించారు. నిమజ్జనాన్ని చూసేందుకు వచ్చే భక్తులకు మంచినీరు సౌకర్యం కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు పి. రాంబాబు, గౌతమ్ రెడ్డి, డిఎస్పీ రఘుచందర్, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీఓలు మధు సుధన్, ఆనంద్ కుమార్, శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ. ఓ. హన్మంత రావు, జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ అధికారులు, తదితరులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ 5 గురు అధికారులపై కేసు నమోదు




కుషాయిగూడ ( మన వెలుగు ) సెప్టెంబర్ 04 :
ప్రభుత్వ భూమిని ప్రైవేట్ భూమిగా రిజిస్ట్రేషన్ చేసిన ఐదుగురు అధికారులపై కుషాయిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల మీద క్రిమినల్ కేసులు నమోదు చేయడానికి ఎలాంటి ముందస్తు అనుమతి అవసరం లేదని ప్రముఖ లాయర్ సుంకర నరేశ్ హైకోర్టులో వాదించి గత నెల 24న ఉత్తర్వులు తెచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గతంలో కాప్రా మండల తహసీల్దార్ గా పనిచేసిన అనిత, సబ్ రిజిస్ట్రార్ రాజశేఖర్ రెడ్డి, సర్వేయర్ శ్రీష్మా, రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు శాలిని, పొనుగుబాటి విశ్వనాథ్ పై కేసు నమోదు చేశారు. దీనిపై విచారణ జరిపి, అభియోగ పత్రం దాఖలు చేయాలని కుషాయిగూడ పోలీసు లను హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే.ఈ కేసుకు సంబంధించిన వివరాలను న్యాయవాది సుంకర నరేష్ వెల్లడించారు. కాప్రా మండలంలో సర్వే నెంబర్ 199 లోని ప్రభుత్వ భూమిని సర్వే నెంబర్177లో పట్టా భూమిగా చూపిస్తూ కొంత మంది భూ ఆక్రమణ దారులతో కలిసి అప్పటి కాప్రా మండల తహశీల్దార్ ఎస్తేర్ అనిత, మండల సర్వేయర్ శ్రీష్మా, రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు శాలిని, పొనుగుబాటి విశ్వనాథ్ అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఫేక్ సర్టిఫికెట్లు తయారుచేసి, పూర్వపు రంగారెడ్డి కలెక్టర్ ఆదేశాలను తుంగలో తొక్కుతూ ఇష్టారీతిన లొకేషన్ స్కెచ్ మ్యాప్ జారీ చేశారని తెలిపారు. అప్పటి సబ్ రిజిస్ట్రార్ రాజశేఖర్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ భూమిని ప్రైవేట్ భూమిగా రిజిస్ట్రేషన్ చేసారు.అధికారులు చేస్తున్న చట్ట వ్యతిరేక చర్యలను కుషాయిగూడకు చెందిన చప్పిడి కృష్ణారెడ్డి అనే సామాజిక కార్యకర్త పలుమార్లు ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ విచారణ జరిపి సదరు అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని నిర్ధారిస్తూ తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సిసిఎల్ఏ కమీషనర్ కు తెలిపారు. ఆ నివేదిక ఆధారంగా కృష్ణారెడ్డి కుషాయిగూడ పోలీస్ స్టేషన్ లో అవినీతి అధికారులపైన క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరుతూ ఫిర్యాదు చేసారు. కానీ పోలీసులు పట్టించుకోకపోవడంతో న్యాయవాది సుంకర నరేష్ ద్వారా మల్కాజిగిరి కోర్టు లో కేసు వేయగా ప్రభుత్వ అధికారుల మీద కేసు నమోదు చేయడానికి ముందస్తు అనుమతి తప్పనిసరి అని కింది కోర్టు ఆ కేసును తిరస్కరించింది.దీంతో న్యాయవాది సుంకర నరేష్ కింది కోర్టు ఉత్తర్వులు సుప్రీంకోర్టు ఉత్తర్వులను ఉల్లంగించే విధంగా ఉన్నాయని హైకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వ ఉద్యోగాన్ని అడ్డుపెట్టుకొని విధుల్లో నేరానికి పాల్పడిన ప్రభుత్వ ఉద్యోగుల మీద క్రిమినల్ కేసు నమోదు చేయడానికి ఎవరి నుండి ఎటువంటి ముందస్తు అనుమతి అవసరం లేదని హైకోర్టు స్పష్టం చేసింది. కింది కోర్టు ఆదేశాలను రద్దు చేస్తూ నిందితులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పోలీసులు ఆదేశించినట్లు ఆయన తెలిపారు. విచారణ చేపట్టి కోర్టులో నేర అభియోగపత్రం దాఖలు చేయాలని హైకోర్టు కుషాయిగూడ పోలీసులను ఆదేశించిందని బాధితుడి తరుపు న్యాయవాది సుంకర నరేష్ తెలిపారు.

# తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల్లో భాగంగా దొడ్డి కొమురయ్యకు నివాళి

**సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్**

ఆదిలాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 04 : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వార్షికోత్సవాల్లో భాగంగా ఆ పోరాటంలో తోలి అమరుడు దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి వార్షికో త్సవాలను ప్రారంభించారు .ఈ సందర్బంగా పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లాడుతూ 1946 నుండీ 1951 వరకు తెలంగాణ రైతాంగ పోరాటం జరిగింది అన్నా రు. ఆ పోరాటం భూమికోసం ,భుక్తికోసం,వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగింది అన్నారు . విష్ణుర్ రామచంద్రా రెడ్డి గుండాల కాల్పుల్లో 1956 జూలై 4 న దొడ్డి కొమురయ్య అమరుడ య్యాడు .ఆ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అన్నారు . అయన మరణం ప్రజలను కదిలించింది . పోరాటం గ్రామ ,గ్రామాన విస్తరించింది .బాంచన్ దొరా అన్నోడిని బందూకు పట్టించిన పోరాటమని కొనియాడారు . కుల, మతాలకు అతీతంగా నాటి దోపిడీకి వ్యతిరేకంగా హిందూ,ముస్లిం ఇతర మతాల ప్రజలు కలిసి కట్టుగా పోరాడినారు అన్నారు . తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని హిందూ ,ముస్లిం ల మధ్య పోరాటంగా చిత్రీక రించి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం బీజేపీ చేస్తుంద న్నారు .వారి భ్రమలో ప్రజలు పడద్దు అని పిలుపునిచ్చారు . నేటి నుండీ ప్రారంభం అయిన తెలంగాణ రైతాంగ పోరాట వార్షికోత్సవాలు సెప్టెంబర్ 17 వరకు కొనసాగుతాయని అన్నారు .ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బండి దత్తాత్రి , నాయకులు లింగాల చిన్నన్న ,సీఐటీయూ నాయకులు అగ్గిమల్ల స్వామి ,పండుగ పొచ్చన్న , వ్యవసా య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎన్ .స్వామి , మహిళా నాయకులు ఆర్ .మంజుల ,సుజాత తదితరులు పాల్గొ న్నారు .

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
గురువారం 5 సెప్టెంబర్2024

## రిమ్స్ లో వైద్య పోస్టులకు ఇంటర్వ్యూలు



ఆదిలాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 04 : ఆదిలాబాద్ రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రి మరియు కళాశాలలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులకు రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డైరెక్టర్ మరియు సూపరిండెంట్ డాక్టర్ జై సింగ్ రాథోడ్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. కళాశాల చాంబర్లో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం వరకు ఇంటర్వ్యూలు కొనసాగాయి. ఖాళీగా ఉన్న టూటర్ పోస్టు తోపాటు వివిధ వైద్య విభాగాల్లో తోపాటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు ఇంటర్వ్యూలు

## అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ముత్యం రెడ్డిని కలిసిన ఏఐటీయూసీ జిల్లా నాయకులు



ఆదిలాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 04 :
ఏఐటీయూసీ అనుబంధం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్, ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముజీబ్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ముత్యం రెడ్డి ని కలిసే కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ.. లేబర్ అధికారి ముత్యం రెడ్డి కి స్పార్క్ ఏజెన్సీ యాజమాన్యం రిమ్స్ లో పని చేస్తున్న శనిటేషన్ సెక్యూరిటీ పేసెంట్ కేర్ కార్మికులకు ఇవ్వవలసిన 5,నెలల ఏరియర్స్ మరియు కట్టవలసిన పీఎఫ్–సీఎస్ఐ కరెక్టుగా కట్టకుండా కార్మికుల శ్రమ దోపిడీ చేసి వెళ్లిపోయారని వివరించి ఈ విషయమై రిమ్స్ డైరెక్టర్ కి మరియు తమరికి లెటర్ల ద్వారా తెలియ చేసినప్పటికి ఇప్పటి వరకు స్పందన రాలేదని అడగగా ఆయన వెంటనే స్పందించి స్పార్క్ కాంట్రాక్టర్ రిమ్స్ డైరెక్టర్ లకు ఫోన్ చేసి అడగగా రిమ్స్ డైరెక్టర్ మాట్లాడుతూ... పాలొప్ చేస్తున్నామని సమాధానం ఇవ్వగా కాంట్రాక్టర్ డొంక తిరుగుడు సమాధానం ఇవ్వడం తో కమిషనర్ మా నాయకత్వం తో 7,8 రోజులల్లో మీ కార్మికులకు ఇవ్వవలసిన 5,నెలల ఏరియార్స్ మరియు కట్టవలసిన పీఎఫ్ – ఈఎస్ఐ పూర్తి వివరాలు ఇవ్వండి కాంట్రాక్టర్ ను పిలిపించి కార్మికులకు న్యాయం చేస్తామని అన్నారని అయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్ర మంలో సంఘం రిమ్స్ బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి ఖాసీం, రిమ్స్ బ్రాంచ్ నాయకులు సైఫ్ ఖాన్, లు ఉన్నారు.

## ఇసుక ధరలకు మళ్లీ రెక్కలు



హైదరాబాద్, సెప్టెంబర్ 4(నమస్తే తెలంగాణ): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలో ఇసుక ధరలకు రెక్కలొచ్చాయి. టన్ను ఇసుక ధర మళ్లీ రూ. 2,200 నుంచి రూ. 2,500 వరకు ఎగబాకింది.

టన్ను ఇసుక ధర మళ్లీ రూ. 2,200 నుంచి రూ. 2,500 వరకు ఎగబాకింది. గత ఆగస్టులో వర్షాల సందర్భంగా రూ. 2,500కు చేరుకున్నప్పటికీ, వర్షాలు తగ్గాక ధరలు రూ. 1,500కు దిగివచ్చాయి. ఇప్పుడు వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో మళ్లీ రూ. 2,200కు చేరింది. కొన్నిచోట్ల రూ. 2,500 వరకు విక్రయిస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ ఇసుక రీచ్‌ల నుంచి ప్రతి నెలా 10 నుంచి 15 లక్షల టన్నుల ఇసుకను తవ్వితీస్తారు. వర్షాకాలంలో కొంత తక్కువగా, వేసవిలో కొంత ఎక్కువగా ఇసుకను తీయడం పరిపాటి. ఆగస్టు చివరి వారం నుంచి ఇప్పటివరకు వర్షాల వల్ల రీచ్‌ల వద్ద ఇసుక తీయడం సాధ్యం కాలేదు. దాదాపు వారం రోజులుగా ఇసుక తీయడం నిలిచిపోవడంతో స్టాక్‌యార్డ్‌ల వద్ద కూడా నిల్వలు అడుగంటిపోయాయి.

వర్షాల వల్ల కొద్దిరోజులుగా 19 రీచ్‌లు మాత్రమే అందుబాటులో ఉండగా, ఇటీవలి వర్షాలు, ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదల కారణంగా అక్కడ కూడా ఇసుక తోడటం నిలిపివేశారు. టెండర్లు ఖరారై ఇసుక తీసుకునేందుకు సిద్ధంగా ఉన్న మేడిగడ్డ ప్రాంతంలో నీటి ప్రవాహం నిలిచిపోయేవరకు ఇసుక తీయడం సాధ్యంకాదని ఇదివరకే అధికారులు తేల్చారు.

ఇటీవల గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతించడం వల్ల మరో 25 రీచ్‌ల్లో ఇసుక తీసుకునే వీలున్నప్పటికీ నీటి ప్రవాహం వల్ల అక్కడ కూడా ప్రస్తుతం సాధ్యం కావడంలేదని అధికారులు తెలిపారు.

# ఆర్థిక స్వావలంబన.. స్వయం సమృద్ధికి దోహదం

- ఇందిరా మహిళా శక్తి పథకంతో ఆర్థిక ప్రగతి
- యూనిట్స్ ప్రారంభంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- జోగాపూర్, మర్రిగడ్డ, ఐడీఓసీలో యూనిట్స్ ఓపెన్
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్





రాజన్న సిరిసిల్ల ( మన వెలుగు ) సెప్టెంబర్ 04 :
ఇందిరా మహిళా శక్తి పథకం మహిళల ఆర్థిక స్వావలంబన స్వయం సమృద్ధికి దోహదపడుతుందని ప్రభుత్వ విప్, వేము లవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో(టీఎస్ఈఆర్ పిడిఆర్ డిఏ) భాగంగా వెలుగు స్వయం స్వశక్తి సంఘం వారి అద్వర్యంలో మూడు లక్షల బ్యాంక్ రుణంతో శ్రీ లక్ష్మీనరసింహా ఈవెంట్ మేనేజ్మెంట్ ఏర్పాటు చేయగా, మర్రిగడ్డ గ్రామంలో మణిదీప స్వయం స్వశక్తి సంఘం వారి ఆధ్వర్యంలో ఎంటర్ప్రైజ్ 3.50 లక్షలతో ఏర్పాటు చేయగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. అలాగే సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా మహిళా శక్తి క్యాంటీన్ ను బ్యాంక్ లోన్ రూ. 3 లక్షలు, స్త్రీ నిధి నుంచి రూ. 2 లక్షలతో సుజాత– లక్ష్మి కలిసి ఏర్పాటు చేయగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఆర్డీఓ శేషాద్రితో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల సముదాయంలోని క్యాంటీన్లో టీ, ఆహారపదార్థాలు కొనుగోలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, స్వయం సమృద్ధి సాధించాలనే సద్దుదేశంతో ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. మహిళలు పథకాన్ని సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షిం చారు. మిగితా వారికి ఆదర్శంగా నిలువాలని వివరించారు. పథకంలో భాగంగా జిల్లాలో మూడు యూనిట్లు ప్రారంభించుకోవడం అభినందనీయం అన్నారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళను కోటీశ్వరులు గా చేసే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని, ఏటా రూ. 20 వేల కోట్లు వెచ్చించి బ్యాంకు ద్వారా వారి జీవన ఉపాధిని పెంపొందించే కార్యక్రమాన్ని చేపడుతతూ మహిళా సాధికారికత లక్ష్యంగా ముందుకుపోతున్నామని విప్ తెలిపారు. జిల్లాలో ఇంచుమించు 9,985 మహిళా సంఘాలలోని 1,34,498 మంది సభ్యులు ఉన్న వారిలో ఎవరైతే ఉపాధి పరిశ్రమలు పెట్టుకోవడానికి ముందుకు వస్తున్నారో రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో 600 కోట్ల బ్యాంక్, స్త్రీ నిధి రుణాలు ఇప్పించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మహిళలకు ఉపాధి కోసం 125 రకాల ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా ఉపాధి అవకాశాలపై విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. ఇప్పటికే రైతు రుణమాఫీ చేశామని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తున్నాం, ఆరోగ్యశ్రీ పరిమితి పది లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు

ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్ల కింద సహాయం చేయడం జరుగుతుందన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా, ఎల్ డీ ఎం మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, డీపీఎంలు సుధారాణి పద్మయ్య, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరిత, ప్రధాన కార్యదర్శి రజిత ఏపీఎంలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ విగ్రహాల పోస్టర్లను జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఆవిష్కరణ



ఆదిలాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 04 :
వినాయక చవితి పండుగ ను పురస్కరించుకొని పర్యావరణం పై అవగహన కల్పించేందుకు మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను జిల్లా పాలనాధికారి రాజర్షి షా తన క్యాంప్ కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఎర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని ,

రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలొ భాగాంగ 8 అంగు ళాల మట్టి గణపతి లను అందించి పర్యావరణం పై పెద్ద ఎత్తున అహగహన కార్యక్రమాలు టిజి పిసిబి నిర్వహంచడం జరుగుతుందని జిల్లా పాలనాధికారి తెలిపారు. అవగాహన కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తం గా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శన ఆటోట్రాలీ ల ద్వారా పర్యావరణ సందేశాలతో టిజి పిసిబి ద్వార చేపట్టడం జరుగుతుందని, మట్టి గణపతి ద్వారా పర్యావరణ పరిరక్షణ పై పాఠశాలలో, కళాశాలల్లో క్వీజ్ కార్యక్రమాలు నిర్వహించడం, చేతి వృత్తిల వారికి మట్టి విగ్రహలు తయారిపై శిక్షణ, ఆటోల వెనుక, పోస్టర్ల ప్రదర్శన, బస్టాప్ లలో హోర్డింగ్ లు మట్టి గణేష్ ల ద్వారా పర్యావరణ పరిరక్షణ పై కళాజాత ద్వారా ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రోగ్రాం ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ లక్ష్మణ్ ప్రసాద్, అనాలిస్ట్ రంజిత్ కుమార్, సాయి ప్రసాద్, శివ కృష్ణ ఉన్నారు.

# ప్రకృతి వైపారీత్యాలతో రాష్ట్రం అంత అతలాకూతలం అవుతుంది

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 04 :
ప్రకృతి వైపారీత్యాలతో రాష్ట్రం అంత అతలాకూతలం అవుతుందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్సీ జీవన్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీఎం రేవంత్ సహచర మంత్రులు సభ్యులు స్థానకంగా పరిస్థితి పరిశీలన చేసి సహాయక చర్యలు చేపట్టాలని నిర్ణయించుకొని ఆ దిశగా ముందుకు వెళ్తున్నారని, ఆర్థిక చేదోడు ఆదుకోవాలనే భవన, ఇండ్లు కూలిపోయిన వరికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, పంటలు నష్టపోయినా రైతులకు ఎకరాకు 10 వేలు, ఆస్తి నష్టం తో పాటు ప్రాణ నష్టం కు 5 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటిం చిందని, దశబ్ద కాలంలో ప్రకృతి వైపారీత్యాల నష్టం పై ప్రభు త్వం ఆదుకున్న ఉదాంతం నేను గమనించలేదని, రోళ్ళా వాగు వరద తో ఇసుక బ్లీచ్ అయిన ఒక రూపాయి పైస అందించలేదని,రాష్ట్రం ప్రభుత్వం తక్షణమే సాయం, ఆర్థిక సాయం, చేయడం ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక పోతున్నారని,గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఎం చేశారు అనేది ఆత్మ విమర్శలు చేసుకోవాలి ప్రతిపక్షం అంటే విమర్శలు మాత్రమే కాదు. కేసీఆర్ స్వయంగా పర్యటించకపోవడం, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ ద్వారా విమర్శలు చేయడం విచారకరం. కేటీఆర్ విదేశీ యాత్ర రద్దు చేసుకొని చర్యలు చేపట్టల్సిన అవసరం ఉండే. కని ఎక్స్ వేదికకే పరిమితం అయ్యారు. హైడ్రా ఏర్పాటు తో హైదరాబాద్ నాగర పరిధిలో జలషయాలు పరిరక్షణ కు చర్యలు గైకొంటే ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ హైడ్రా లాంటి వ్యవస్థ జిల్లా పరిధిలోకి రావాలని ప్రజానీకం కోరుకోవడం తో సీఎం రేవంత్ అక్ర మణలా తొలగింపు పరిరక్షణ కు చర్యలు చెప్పాడుతామణి ప్రకటించడం హర్షం వ్యక్తం చేస్తున్న. ఖమ్మం మున్నరు వాగు ఆక్రమణ తో ఆ పరిస్థితి వచ్చింది. ఆక్రమణ లతో వరద ఉద్రిటిని తట్టుకునే పరిస్థితి ఉండదు. భవిష్యత్ లో ఇలాంటి ఉపాధ్రవాలు కలగకుండా హైడ్రా లాంటి వ్యవస్థ ఏర్పాటు చర్యలు చేపట్టడం భవిష్యత్ తరాలకు శుభసూచకం.

పదివేల ప్రకటనా తక్షణ సాయం మృతుల కుటుంబలకు 5 లక్షలు ప్రకటించింది. నష్టం పదివేల కొట్లు ఉంటుందని అంచనా పరిహారం కనీసం 5 వేల కోట్ల అయిన గ్రాంట్ గా కల్పించాలి. సహాయక చర్యలకు తోడ్పాడాలి. బీఆరెస్ నాయకులు బిజెపి నాయకులు మాట్లాడే ముందు ఆలోచన చేసుకోవాలి. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం వరదల సమ యంలో నిమగ్నం అయి ఉన్నారు. ప్రతిపక్షం రాజకీయ విమర్శలకు తావివ్వకుండా సలహాలు సూచనలు ఇవ్వండి. కిషన్ రెడ్డి బండి సంజయ్ లు గ్రాంట్ కొరకు చొరవ చూపాలని అన్నారు.